తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
31 మార్చి 2026
పేజీలు : 8
Follow :

# రాచకొండలో రిజర్వాయర్ కు
# డిపిఆర్ సిద్ధం చేయాలి

- పాలమూరు రంగారెడ్డి నుండి సమాన ఎత్తులో డిండి కి నీరు అందించాలి..
- దేవరకొండ,మునుగోడు నియోజకవర్గ ప్రజలకు నష్టం చేస్తే క్షమించరు..
- నారాయణపురం మహాధర్నా కార్యక్రమంలో సిపిఐ నేత ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**సంస్థాన్ నారాయణపురంమార్చి 30(జనం సాక్షి):** రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి సంస్థాన్ నారాయణపురం మండలాలకు సాగునీరు అందించే డీపీఆర్ వెంటనే సిద్ధం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేయాలంటూ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో పాటు నీటిపారుదల నిపుణులు రిటైర్డ్ ఇంజనీర్ ఇంద్రసేనారెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ... ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు కు సాగునీరు కోసం సిపిఐ ఎన్నో పోరాటాలు చేసిందని ఎస్ఎల్బీసీ డిండి లిఫ్ట్ కోసం సిపిఐ పోరాటంతోనే ముందడుగు మిగతా2లో






# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో
# కంటి వైద్య శిబిరం

**కోదాడ, మార్చి 30( జనంసాక్షి):**
కోదాడ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం పబ్లిక్ క్లబ్ నందు ఏర్పాటు చేశారు.రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మరియు డ్రైవర్లలో ఆరోగ్య స్పృహ కల్పించడానికి అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా కార్యక్రమంలోభాగంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఎస్పీ కే నరసింహ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డ్రైవర్లు కంటి చూపు బాగున్నప్పుడే వాహనాలను సురక్షితంగా నడపగలరని, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని సూచించారు . సమాజంలోనేరాలు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత సైబర్‌నేరాలకు పాల్పడకుండా విద్యపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ శిబిరానికి సిమెంట్ పరిశ్రమల ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు,లారీ అసోసియేషన్ సభ్యులు, ఆటో, క్యాబ్, మరియు స్కూల్ బస్సు డ్రైవర్లు పరీక్షలు చేయించుకున్నారు. అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణులతో పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు మరియు కళ్లద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకోదాడ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ సీఐ శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, కంటి డాక్టర్లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై సామ్రాజ్యవాద దాడులు సరికాదు

- యుద్ధ నీతికి విరుద్ధంగా ఇరాన్ లోని లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను బలిగొన్న ఇజ్రాయిల్
- టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఖమ్మంలో కొవ్వొత్తులతో ర్యాలీ
- యుద్ధనీతికి భిన్నంగా అమెరికా - ఇజ్రాయిల్ యుద్ధోన్మాదం
- టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి




**ఖమ్మం టౌన్ (జనంసాక్షి):**
ఇరాన్ లోని దక్షిణ లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను యుద్ధ నీతికి భిన్నంగా బలిగొన్న ఇజ్రాయిల్ చర్యలను నిరసిస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం రాత్రి కొవ్వొత్తులతో ఖమ్మంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ కొనసాగింది. లెబనాన్ లో అమరులైన జర్నలిస్టులు అల్ మాయాదీన్ నెట్‌వర్క్‌కు చెందిన ఫాతిమా ఫ్టానీ, ఆమె సోదరుడు మొహమ్మద్, అల్-మనార్‌కు చెందిన అలీ షుయైబ్ కు నివాళులు అర్పిస్తూ అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తులు ఉంచారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. జర్నలిస్టులను చంపటం యుద్ధనీతి కాదని, యుద్ధాల్లో జర్నలిస్టులను చంపవద్దని ఐక్యరాజ్యసమితి, జెనీవా కన్వెన్షన్స్ స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. అయినప్పటికీ అమెరికా మద్దతుతో ఇరాన్ పై దాడులు చేస్తున్న ఇజ్రాయిల్ దక్షిణ లెబనాన్ లో ముగ్గురు జర్నలిస్టులను హతమార్చిందన్నారు. సామ్రాజ్యవాద ధోరణితో సాగుతున్న ఈ యుద్ధాలను అరికట్టాలని కోరారు. యుద్ధాలలో జర్నలిస్టులను బలిగొనడాన్ని నిరసించారు. అమరులైన జర్నలిస్టులకు నివాళులు అర్పిస్తున్నట్లు ప్రకటించారు. సంబంధిత జర్నలిస్టులు ప్రయాణిస్తున్న వాహనంపై "ప్రెస్" అని స్పష్టంగా రాసి ఉన్నప్పటికీ ఈ దాడి చేయటం దారుణం అన్నారు. గాజా యుద్ధం ప్రారంభమైన అక్టోబర్ 2023 నుంచి ఇప్పటివరకు దాదాపు 206 మందికిపైగా జర్నలిస్టులు, మీడియా సిబ్బంది ఇజ్రాయెల్ దాడుల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. కమిటీ టు ప్రొటెక్ట్ జర్నలిస్ట్స్ (సీపీజే) లెక్కల ప్రకారం జర్నలిస్టులకు అత్యంత ప్రమాదకరమైన దేశాల్లో ఇజ్రాయెల్ ఒకటిగా నిలిచిందన్నారు. 1992 నుండి ఇప్పటివరకు ఈ ప్రాంతంలో వందలాది మంది విలేకరులు తమ విధి నిర్వహణలో మరణించారని తెలిపారు. ఈ దాడులపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మీడియా సంస్థలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, జర్నలిస్టుల రక్షణ కోసం స్వతంత్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, టీబీజేఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవికిరణ్, టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, నాయకులు గోపి, డి.రవికుమార్, కొరకొప్పుల రాంబాబు, కిరణ్, కెమెరామెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, గణేష్, నాయకులు అర్షద్, శరత్, షకీల్, సతీష్, ఐఎన్ టీయూసీ నాయకులు నరాల నరేష్, మహాత్మ జ్యోతిబాపూలే సంఘం నాయకులు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# రాచకొండలో రిజర్వాయర్‌కు డిపిఆర్ సిద్ధం చేయాలి



పడిందని అన్నారు. కానీ ప్రభుత్వాలు పాలకులు మారిన ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్ట్ పనులను పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. నియోజకవర్గంలోని పంట పొలాలకు ట్రాక్టర్ల ద్వారా సాగునీరు అందించాల్సిన పరిస్థితి ఏర్పడిందని నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్,ఫార్మా కాలుష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దశాబ్దాలుగా విషపు నీరుతో ఇబ్బందులు పడుతూ నియోజకవర్గ ప్రజలు ఇక్కడ పుట్టడమే తాము చేసిన నేరమా అని ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తున్న నేటికీ ఇంకా పాలకులు సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన ప్రాజెక్టులు పూర్తికాకుండా పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఏడాదిన్నర కాలంలోనే కేసిఆర్,కాలేశ్వరాన్ని పూర్తి చేశారని రెండో దశబ్దాలు దాటిన ఎస్ఎల్బిసి ని పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం వస్తే సాగునీరు సమస్య తీరుతుందని అనుకున్న నేటికీ ఆ పరిష్కారం దొరకలేదని, కెసిఆర్ కుర్చీ వేసుకుని కూర్చొని శివన్నగూడెం ప్రాజెక్టు పూర్తి చేస్తానని నేటికీ అతిగతి లేదని అన్నారు. నల్లగొండ జిల్లా ప్రజలకు ప్రాజెక్టుల కోసం భూసేకరణలో కూడా తీవ్ర అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. గతంలో డిండికి నీరు వచ్చే ప్రణాళిక లేదని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంతమేర సమీక్ష జరిపిన ఎదుల్ల నుండి నీటిని తీసుకువచ్చేలాగా ప్రణాళిక సిద్ధం చేశారని, కానీ డిండికి 440 మీటర్ల ఎత్తు నిర్ణయించడం అన్యాయమని ఇది ప్రభుత్వ కుట్ర అని ఆయన విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాకు సాగునీరు అందించేందుకు 436 మీటర్ల నిర్ణయించి దేవరకొండ, మునుగోడు నియోజకవర్గంకు నీరు అందించే డిండి ప్రాజెక్టుకు మాత్రం 440 మీటర్ల ఎత్తు నిర్ణయించడం సరికాదని అన్నారు. దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాలకు అన్యాయం చేసేలా ఈ ప్రణాళిక ఉందని దీన్ని నియోజకవర్గ ప్రజలు క్షమించరని అన్నారు. రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటుచేసి శివన్న గూడెం నుండి లిఫ్ట్ ద్వారా ఈ రిజర్వాయర్ కు నీటిని తరలించి మండలానికి సాగునీరు అందించాలని దీనిపై ప్రభుత్వం స్పందించకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఒక్క ఎకరానికి కూడా సాగునీరు లేని నియోజకవర్గం ఏదైనా ఉందంటే అది మునుగోడు మాత్రమేనని అన్నారు. ఇంకా నియోజకవర్గ ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలు మూల్యం చెల్లించుకోక తప్పదు అని ఆయన హెచ్చరించారు.నీటిపారుదల రిటైర్డ్ ఇంజనీరింగ్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. శివన్న గూడెం ప్రాజెక్టు పూర్తి చేసిన నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాలకు నీరు అందించే ఏర్పాటు సాధ్యం కాదని, అందుకోసం రాచకొండ ప్రాంతంలో రిజర్వాయర్ ను ఏర్పాటు చేసి చౌటుప్పల్,నారాయణపురంతో పాటు వివిధ మండలాలకు కూడా సాగునీరు అందించవచ్చని సూచించారు. ఇందుకోసం ఇప్పటికే మూడు ప్రాంతాలలో 10 టిఎంసి ల నీటి నిలువ సామర్థ్యంతో డి.నాగారం, దండుమైలారం, ఆరుట్ల ప్రాంతాలలో రిజర్వాయర్ ఏర్పాటుకు ఓ ప్రణాళికను తయారు చేశానని ప్రభుత్వం ఇందుకు ముందుకు వస్తే తాము సహకరిస్తామంటూ తెలిపారు. పాలమూరు రంగారెడ్డి నుండి నీటి తరలింపునకు జరుగుతున్న అన్యాయంపై మొదటగా తానే జనాలకు వివరించడంతో ప్రస్తుతం అది అర్థం చేసుకొని పోరాటాలు కొనసాగిస్తున్నారని అన్నారు. రాచకొండ రిజర్వాయర్ సాధించేందుకు కూడా ప్రజలంతా స్వచ్ఛందంగా పోరాటం చేసి సాధించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనబోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి,కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, మండల కార్యవర్గ సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సారెస్పీ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ఏప్రిల్ నెల మొత్తం ఎస్సారెస్పీ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా కార్యదర్శి కోనకంచి వీరభద్రయ్య కోరారు.సోమవారం జిల్లా కేంద్రంలోని నీటిపారుదల శాఖ ఈఈ యాదగిరికి ఆ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల మొత్తం నీటి నిరంతరాయంగా విడుదల చేయాలన్నారు.వారబంది ప్రకారం ఇవ్వడంతో 50 శాతంపైన వరి పొలాలు నాటిన రైతులు నష్టపోయారని అన్నారు.మిగిలిన రైతులకు కోసమైనా వచ్చే నెల మొత్తం నీటిని విడుదల చేస్తే రైతులు తమ పంటను కోసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు.సరిపడా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ జిల్లా కార్యదర్శి భాషిపంగు సునీల్, అనంతుల యల్లయ్య, నారాయణరెడ్డి, కళావతి, భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు విద్యార్థినికి ఆర్థిక సహాయం

**హాలియా, మార్చి 30 జనం సాక్షి:**



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నామ వెంకన్న తన కుమార్తె నామ సౌజన్య ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందించాలని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు.వారి అభ్యర్థనకు వెంటనే స్పందించిన పాండన్న నామ సౌజన్య ఉన్నత విద్యాభ్యాసానికి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం కుటుంబ సభ్యుల క్షేమాన్ని అడిగి తెలుసుకుని, రాబోయే రోజుల్లో కూడా తన సహకారం కొనసాగుతుందని హామీ ఇచ్చారు.అదేవిధంగా సాగర్ ప్రాంత ప్రజలు రాజకీయాల్లోకి రావాలని కోరుతున్నారని, సమయం వచ్చినప్పుడు తాను కూడా రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో నామ వెంకన్న బంధువులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలకు చట్టపర పరిష్కారానికి కృషి

### జిల్లా ఎస్పీ కె.నరసింహా

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి ఫిర్యాదులు స్వీకరించారు.ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు భరోసా కల్పించాలని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండటమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## పోచంపల్లిలో పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

### రైతులు దళారుల బారిన పడొద్దు

**భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (జనం సాక్షి):**



భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పర్సన్ ఇంచార్జ్ కె. వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఖరీఫ్ సీజన్‌లో పీఏసీఎస్ ద్వారా దాదాపు 28 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, సుమారు రూ.70 కోట్లకు పైగా రైతులకు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు రైతులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని సూచించారు. పీఏసీఎస్ నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకుని తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని, దళారుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో బాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మరి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ బోనగిరి డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, సర్పంచులు చుక్క శోభా శంకర్, గోరుగంటి సువర్ణ రవీందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, నాని రెడ్డి, రైతు బొక్క బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## హామీలు అమలు చేయాలంటూ ఆశాల ఆందోళన

**భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (జనం సాక్షి):**




ప్రభుత్వ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో బి.ఆర్.టి.యు అనుబంధ ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జ్‌లతో నిరసన చేపట్టారు. ఎన్నికల ముందు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలు రెండేళ్లు గడిచినా అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మార్చి 28న నిర్వహించాల్సిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఇచ్చిన అనుమతిని చివరి నిమిషంలో రద్దు చేసి, హైదరాబాద్‌కు వెళ్తున్న ఆశా వర్కర్లను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని ఆరోపించారు. ఈ చర్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా నల్ల బ్యాడ్జ్‌లతో ఆందోళనలు కొనసాగుతుండగా, పోచంపల్లిలో కూడా ఆశా వర్కర్లు నిరసన తెలిపారు.



వైభవంగా శ్రీ కోదండ రాముడి వార్షిక కళ్యాణ మహోత్సవం
నేరేడుచర్ల జనంసాక్షి

# మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ



**మధిర, మార్చి 30(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక-విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క ఆధ్వర్యంలో మధిరలోని భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ కార్మికులకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. తన కుమారుడి వివాహ శుభసందర్భంగా మధిర పట్టణ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధిలో మున్సిపల్ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారు అహర్నిశలు శ్రమించి ప్రజలకు సేవ చేస్తున్నారని ఈ సందర్భంగా నందిని విక్రమార్క కొనియాడారు. వారి సేవలకు గుర్తింపుగా, కృతజ్ఞతగా ఈ చిన్న కానుక అందజేస్తున్నామని ఆమె తెలిపారు. అంతేకాకుండా, రాబోయే ఐదో తేదీన ఖమ్మం పట్టణంలో తమ కుమారుని వివాహ రిసెప్షన్ అంగరంగ వైభవంగా జరగనుందని, మధిర పట్టణం, మండలం, నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆమె సాదరంగా ఆహ్వానించారు. నూతన వస్త్రాలు అందుకున్న కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు. తమను గుర్తించి, గౌరవించినందుకు మల్లు నందిని విక్రమార్కకు, భట్టి విక్రమార్క కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కొనధని కుమార్, కమిషనర్ సంపత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ కాంగ్రెస్ నాయకులు మిరియాల వెంకట రమణ గుప్తా, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవి కుమార్, దుంప వెంకటేశ్వరరెడ్డి, చిలివేరు బుచ్చి రామయ్య, నిడమానూరి వంశీ కృష్ణ, పారుపల్లి విజయ్ కుమార్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇసుక ట్రాక్టర్ బోల్తా తప్పిన పెను ప్రమాదం

## ఊపిరి పీల్చుకున్న వాహనదారులు

**మధిర, మార్చి 30(జనంసాక్షి):** ఓవర్ స్పీడ్ కారణంగా ఇసుకతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా, సమీపంలో ఉన్న వాహనదారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పడంతో అక్కడి వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. అధిక వేగం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు స్థానికులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచిస్తున్నారు.



# వైరా మార్కెట్ యార్డులో మార్క్ ఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

## రైతుల సాగుచేసిన మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్

**వైరా( జనంసాక్షి) :**మార్చి 30న వైరా నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , సిపిఎం డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం లో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు, మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు మొక్కజొన్నలు క్వింటాకు 1600, 1700 రూపాయలు కు కొనుగోలు చేస్తున్నారని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలకు ఇరవై నాలుగు వందల రూపాయలు ఉందని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

**వలిగొండ, మార్చి 30 (జనం సాక్షి )** మండల కేంద్రంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి చిన్న నాన్న కుంభం సుధాకర్ రెడ్డి దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# స్వర్గీయ గంజి నారాయణకు నివాళులు అర్పించిన టిడిపి నాయకులు



**మధిర, మార్చి 30 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి తుదివరకు పార్టీ లో కొనసాగిన సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, గంజి నారాయణ ఇటీవల స్వర్గస్తులయ్యారు. వారి దశదిన కార్యక్రమ రిసెప్షన్ సోమవారం శ్రీరస్తు ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, టిడిపి రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ మండల అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, టిడిపి నాయకులు చెరుకూరి కృష్ణారావు, వట్టికొండ రామమోహన్ రావు, వాసిరెడ్డి ఉపేంద్ర, వాసిరెడ్డి కృష్ణ, వాసిరెడ్డి ఈశ్వర్, మాదల నరసింహారావు తదితరులు పాల్గొని, స్వర్గీయ గంజి నారాయణ గారి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి నివాళులు అర్పించారు.

# సీపీఐ జిల్లా సమితికి చింతల రమేష్



**ఖమ్మం, మార్చి 30, (జనంసాక్షి) :** భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) ఖమ్మం జిల్లా సమితి సభ్యునిగా రఘునాదపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన చింతల రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన జిల్లా సమితి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా కార్యదర్శి దండి సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా సమితి సభ్యునిగా గుర్తించిన సీపీఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్‌తో పాటు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. చిమ్మపూడి గ్రామం నుంచి ఉద్యమాన్ని ప్రారంభించి గత 17 ఏళ్లుగా విద్యార్థి, యువజన, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తున్న తనను పార్టీ గుర్తించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలను మరింత బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు, ఉద్యమ సహచరులు, శ్రేయోభిలాషులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం



**ఖమ్మం మార్చి 30, (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్స్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం మెడల్స్ ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు గణితం, సైన్స్,ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలను గతంలో నిర్వహించారు. ఈ ఒలంపియాడ్స్ లో 60 మంది చిన్నారులు తమ ప్రతిభ పాఠవాలతో విజేతలుగా నిలవడంతో సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల చిన్నారులు విజేతలుగా నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నారని తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ విభాగాలలో అత్యున్నత ప్రతిభావంతులుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడు పోగులకొండ సీతారామశాస్త్రి



**వలిగొండ, మార్చి 30 (జనంసాక్షి)**
మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన పోగులకొండ సీతారామశాస్త్రి1938వ సంవత్సరంలో హనుమా ళ్ల శాస్త్రి నర్సుబాయమ్మ దంపతులకి మొదటి సంతానంగా జన్మించారు. సీతారామశాస్త్రి ఎంఎ, బీఈడీ చదివి 1960 సంవత్సరంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగం పొంది మొట్టమొదటిసారిగా గుర్రపోడు మండలం ముల్కలపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఆ తరువాత నేరేడుచర్ల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పని చేశారు. నేరేడుచర్ల మండలం పెంచికల దీన్నే ఉన్నత పాఠశాల లో పనిచేస్తున్నప్పుడు 1986 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు ప్రభుత్వం నుండి పొందారు. పెంచికల దీన్నే ఉన్నత పాఠశాలలో 1993 వ సంవత్సరంలో పదవి విరమణ పొందినారు. సీతారామశాస్త్రి వద్ద విద్యనభ్యసించిన వారందరూ ప్రస్తుతం ఉన్నతమైన ఉద్యోగాలు చేస్తున్నారు ప్రస్తుతం వలిగొండ మండలం విద్యాధికారి సుంకోజు భాస్కర్ కూడా శిష్యుడే పదవి విరమణ పొందిన తరువాత వెలువర్తి గ్రామంలో నివసిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వెల్వర్తిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించడం జరిగింది . మొట్టమొదటి పాఠశాల పూర్వ విద్యార్థులు చెవ్వయాలాద్రి ,రెడ్డి రెడ్డి రఘుమారెడ్డి, సిలివేరు ధర్మయ్య, చిలువేరు కిష్టయ్య, చిలువేరు వెంకటాద్రి, పగిళ్ల అంజయ్య, పొగాకు నారయ్య, హోలోజు జంగయ్య, బొడ్డుపల్లి కొండయ్య లు కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో

# పెట్టుకొని మందులు ఇవ్వాలి

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**కొండమల్లేపల్లి, మార్చి 30 (జనంసాక్షి):**యువత స్వయం శక్తితో ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో నూతనంగా శ్రీ హనుమాన్ మెడికల్ ఏజెన్సీ అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ప్రజల అవసరాల మేరకు మాత్రమే మందులు అందించాలన్నారు. వినియోదారు లకు నాణ్యమైన సరళమైన ధరలకే మందులు అందించాలన్నారు. యువత అన్ని రంగాలలో రాణించాలి కోరారు. అనంతరం ముఖ్య అతిథులకు శ్రీ హనుమాన్ మెడికల్ ఏజెన్సీ ప్రోపరేటర్ అంజి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కేతావత్ భీల్యా నాయక్, కేసాని లింగా రెడ్డి, మారం రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శంకర్ నాయక్, సర్పంచులు పసునూరి యుగేందర్ రెడ్డి, రమావత్ తులసిరామ్, ఇరిగి రామకృష్ణ, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, కేతావత్ భీక్య, రావుల వెంకటయ్య, నేనావత్ శంకర్, సురేష్, రవీందర్, డాక్టర్ భరత్ సింగ్, డాక్టర్ ఆంజనేయులు, విప్పలపల్లి జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

గుర్రంపోడు మండలంలో

**విషాదం**

# తానేదార్‌పల్లి వద్ద బైక్-బస్సు ఢీ

## బైక్ అదుపుతప్పి బస్సును ఢీకొన్న ఘటన: సింగరాజుపల్లికి చెందిన అంజిరెడ్డి దుర్మరణం





**గుర్రంపోడు, మార్చి 30, (జనంసాక్షి)**
నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో సోమవారం ఓ విషాదకర సంఘటన చోటు చేసుకుంది. మండల పరిధిలోని తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద బైక్ అదుపుతప్పి ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం, గుడిపల్లి మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన వడ్లపల్లి అంజిరెడ్డి (23) తన ద్విచక్ర వాహనంపై పనుల నిమిత్తం గుర్రంపోడుకు వచ్చాడు. పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో, దేవరకొండ నుంచి నల్గొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును తానేదార్‌పల్లి ఎక్స్ రోడ్డు వద్ద అతని బైక్ అదుపుతప్పి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు అంజిరెడ్డికి తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. స్థానిక ఎస్సై ఎన్. వెంకన్న సమాచారం అందుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతుని తండ్రి వడ్లపల్లి మణిపాల్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి మృతితో సింగరాజుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కళ్లముందే ఎదుగుతున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో బలికావడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.




### కళ్లుచూపు కోల్పోయిన యువకుడికి అండగా నిలిచిన గ్రామ పెద్దలు



**హాలియా, మార్చి 30 జనంసాక్షి:**
నల్గొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కట్ల సాయి (29) అనే యువకుడు అనారోగ్య కారణాలతో ప్రమాదవశాత్తు కళ్లుచూపు కోల్పోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. దిక్కుతోచని స్థితిలో ఉన్న అతనికి మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానంద రెడ్డి ముందుకు వచ్చి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.అలాగే కొత్తపల్లి పీఏసీఎస్ డైరెక్టర్ ఉడుతూరి నర్సిరెడ్డి కూడా రూ.10,000 సాయం చేసి తన మనసున్నతిని చాటుకున్నారు. కష్టకాలంలో బాధితుడికి అండగా నిలిచిన వీరిద్దరిని గ్రామస్తులు అభినందించారు.ఈ సందర్భంగా పాతనబోయిన సురేష్, కోట నాగిరెడ్డి, ఉడుతూరి భాస్కర్ రెడ్డి, కట్ల రామాంజి, అన్నారావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గజలాపురంలో ఉపాధి నిధుల లూటీ

- నిబంధనలకు విరుద్ధంగా సీసీ రోడ్ల నిర్మాణం
- ఇసుకకు బదులు డెస్టుతో మమ అనిపిస్తున్న కాంట్రాక్టర్
- ఏఈ, సెక్రటరీల పొంతన లేని సమాధానాలు అధికారుల అండదండలపై అనుమానాలు
- నాసిరకం పనులపై గ్రామస్తుల ఆగ్రహం బిల్లులు నిలిపివేయాలని డిమాండ్




**మద్గులపల్లి, మార్చి 30 (జనంసాక్షి):**
మండల పరిధిలోని గజలాపురం గ్రామంలో ఉపాధి హామీ పథకం (ఔఖీఇఊ) నిధులు అడ్డగోలుగా పక్కదారి పడుతున్నాయి. సుమారు 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణం అవినీతికి నిలయంగా మారింది. కాంట్రాక్టర్, అధికారులు కుమ్మక్కై నిబంధనలను బేఖాతరు చేస్తూ, నాసిరకం పనులతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని గ్రామస్తులు సాక్ష్యాలతో సహా నిలదీస్తున్నారు.

**ఇసుకకు బదులు డస్ట్ వాడకం**
సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యమైన ఇసుకను వాడాల్సి ఉండగా, లాభార్జనే ధ్యేయంగా కాంట్రాక్టర్ ఇసుకకు బదులు డస్ట్ వాడుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారుల కళ్లముందే నాసిరకం పనులు జరుగుతున్నా, పర్యవేక్షించాల్సిన వారు మౌనం వహించడం వెనుక భారీగా మామూళ్లు చేతులు మారాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం పనికి సంబంధించిన ఎటువంటి అధికారిక రికార్డులు లేకుండానే గుట్టుచప్పుడు కాకుండా పనులు కానిచ్చేస్తుండటం గమనార్హం.

**అధికారుల పొంతన లేని వివరణలు**
ఈ అక్రమాలపై పంచాయతీరాజ్ ఏఈ మధును వివరణ కోరగా, ఆయన వింత సమాధానం ఇచ్చారు. వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను ఉదయం నుండి సాయంత్రం దాకా అక్కడే ఉంచి పని చేయించామని, ఇసుకతో పాటు కొంచెం డస్ట్ కూడా వాడామని ఆయన సమర్థించు కోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం పని జరగాలి తప్ప, అధికారులే స్వయంగా అక్రమాలను ఒప్పుకుంటూ కొంచెం వాడామని చెప్పడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు, పనులకు సంబంధించిన తీర్మానాలపై పంచాయతీ సెక్రటరీ శ్రవణ్ రెడ్డిని వివరణ కోరగా, తీర్మానాలు జరిగాయని ఆయన చెబుతున్నారు. అయితే గ్రామస్తులు మాత్రం ఎలాంటి తీర్మానాలు లేకుండానే, గ్రామ సభల ఆమోదం లేకుండానే పనులు మొదలుపెట్టారని ఆరోపిస్తున్నారు. అధికారుల మధ్యే సమన్వయం లేకపోవడం, ఒకరు తీర్మానాలు జరిగాయంటే, మరొకరు పనుల్లో నాణ్యత లోపాన్ని పరోక్షంగా ఒప్పుకోవడం చూస్తుంటే ఈ వ్యవహారంలో భారీ ఎత్తున కుమ్మక్కు జరిగినట్లు స్పష్టమవుతోంది.

**బిల్లులు నిలిపివేయాలని డిమాండ్**
ఎలాంటి అధికారిక రికార్డులు, పక్కా తీర్మానాలు లేకుండా నాణ్యత లేని పద్ధతిలో చేపట్టిన ఈ సీసీ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ఒక్క రూపాయి కూడా బిల్లులు చెల్లించవద్దని గజలాపురం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, క్షేత్రస్థాయి విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని గజాల పురం గ్రామస్తులు హెచ్చరించారు.

# ఏప్రిల్ 1న బ్లాక్ డే ను నిర్వహించండి

## కార్మిక సంఘాల జేఏసీ పిలుపు

**టేకులపల్లి, మార్చి 30(జనంసాక్షి):**
కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులను అమలు చేయమని తీర్మానం చేయాలని కోరుతూ కార్మిక సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా ఏప్రిల్ 1న బ్లాక్ డే ను నిర్వహించాలని టేకులపల్లి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు డి ప్రసాద్( ఐ ఎఫ్ టి యు),గుగులోత్ రామచందర్ (ఏ ఐ టి యు సి), ఈసం నరసింహారావు (సి ఐ టి యు),కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం టేకులపల్లి లో జరిగిన జెఏసి సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికులు సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడుదారులకు కార్పోరేటర్లకు అనుకూలంగా మార్చి 4 కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దేశ కార్మిక వర్గాన్ని కట్టు బానిసలు చేసే చర్య అని అన్నారు.నాలుగు కోడ్లకు నిరసనగా ఏప్రిల్ ఒకటవ తారీఖున టేకులపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు జరుగు ధర్నాకు సింగరేణి, గ్రామపంచాయ తీ,హమాలి, భవన నిర్మాణం,ఆశ, అంగన్వాడి తదితర సంఘటిత,



అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టి యు)టేకులపల్లి మండల అధ్యక్షులు మూడు బిచ్చు భవన నిర్మాణ కార్మిక సంఘం( ఐ ఎఫ్ టి యు)టేకులపల్లి మండల ఉపాధ్యక్షులు డేగటి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకానిలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమం నేడు ప్రారంభం

## సర్వైకల్ క్యాన్సర్ నివారణకు కీలక చర్య: మండల వైద్యాధికారి డా. ఆల్తాఫ్



**చింతకాని, మార్చి 30 (జనంసాక్షి):** సర్వైకల్ క్యాన్సర్ నివారణకు అత్యంత ముఖ్యమైన హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) టీకా కార్యక్రమం చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేపు ప్రారంభం కానుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని మండల వైద్యాధి కారి డా. ఆల్తాఫ్ తెలిపారు.ఈ టీకా కార్యక్రమం నేడు ఉదయం 9 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందని ఆయన వెల్లడించారు. కార్యక్రమ ప్రారంభోత్సవం కూడా అదే రోజు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మరియు 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు ఈ టీకాకు అర్హులని పేర్కొన్నారు. పాఠశాలకు వెళ్లే వారు మాత్రమే కాకుండా, చదువు మానేసిన లేదా ఇంటి వద్ద ఉన్న బాలికలు కూడా ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని సూచిం చారు. హెచ్‌పీవీ వైరస్ కారణం గా వచ్చే సర్వైకల్ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు ఈ టీకా ఎంతో ప్రభావవంత మని, తల్లిదండ్రులు తమ పిల్ల లకు తప్పనిసరిగా టీకా వే యించాలని ఆయన కోరారు. టీకా కోసం వచ్చే సమయంలో బాలికలు ఆధార్ కార్డుతో పాటు మొబైల్ ఫోన్ తీసుకు రావాలని, ఓటీపీ ధృవీకరణ కోసం ఇది అవసర మని తెలిపారు. అలాగే బాలికలతో పాటు తల్లి లేదా తండ్రి తప్పనిసరిగా హాజరుకావాలని సూచిం చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడా నికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా ప్రతినిధులు, సామాజిక కార్యకర్త లు మరియు ప్రజలు అందరూ సహకరించాలని మండల వైద్యాధికారి విజ్ఞప్తి చేశారు.



# హెచ్ పి వి వ్యాక్సిన్ వేయిద్దాం

## గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ ను నివారిద్దాం

## హెచ్‌పివి వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు,మార్చి 30 (జనంసాక్షి)**
మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న హెచ్ పి వీ వ్యాక్సిన్ కేంద్రాన్ని సోమవారం రోజు చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు.ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ వ్యాక్సిన్‌కు వేల రూపాయలు ఖర్చువుతుండగా, ప్రభుత్వ ఆసుపత్రులలో దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చండూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మాస రాజు మాట్లాడుతూ..., 14 నుంచి 15 ఏళ్ల వయస్సు గల బాలికలకు వారి తల్లిదండ్రుల సమక్షంలో హెచ్‌పివి వ్యాక్సిన్ వేయనున్నట్లు వివరించారు. అర్హులైన బాలికలు తమ ఆధార్ కార్డు ఫోటోకాపీని సమర్పించి, అన్ని పనిదినాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకా తీసుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యా బ్లెస్సి, సూపర్వైజర్ ఝాన్సీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది రజిని, మెహబూబి, మంగమ్మ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలకు దూరం



**వైరా (జనం సాక్షి)**
మార్చి 30నవైరారోడ్డు భద్రతా నియమాలు పాటించకపోవటమే ప్రమాదాలకు కారణం అని వైరా ఏసిపి సారంగపాణి అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగముగా “ఎరైవ్ ఏలైవ్” కార్యక్రమములో భాగముగా సోమవారం వైరా పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలములోని అన్ని గ్రామపంచాయితీల సర్పంచులకు, మునిసిపల్ కౌన్సిలర్లకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసు కోవలసిన చర్యలు ప్రజలను భాగస్వాములను చేసేందుకు మండల ప్రజాప్రతినిధుల సహకారం తో ప్రజలలో చైతన్యం తీసుకు వచ్చేందుకు తీసుకోవలసిన చర్యల గురించి స్టేషన్ ఆవరణలో సమా వేశం ఏర్పాటు చేసినారు. ఈ సంద ర్భంగా ఏసీబీ మాట్లాడుతూ అతివేగం నిర్లక్ష్యపు డ్రైవింగ్ మద్యపానం వల్ల ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగు తున్నాయని అన్నారు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చు అని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో సీఐ వెంకట ప్రసాద్ , ఎస్ . ఐ.రామారావు , పవన్ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**పి.ఏ.పల్లి,మార్చి30 (జనంసాక్షి )**
గుడిపల్లి మండలం చిలకమర్రి స్టేజి వద్ద రోడ్డు ప్రమాదంలో కారును అజాగ్రత్తగా నడిపి బైక్ పై వెళుతున్న అజ్జాపురం గ్రామానికి చెందిన బోర్వెల్ బండి నిర్వాహకుడు మారు పాకుల చెన్నకేశవులు గౌడ్ మృతి చెందాడు.మృతుని వయస్సు సుమారుగా (38) సంవత్సరాలు,ఇద్దరు కుమారులు, భార్య ఉన్నారు.కారు నెంబర్ యా 07 ఈజ 7315 డ్రైవర్ నాగరాజు జాగ్రత్తగా నడిపి ప్రమాదానికి కారణం అయ్యాడు.ప్రమాద వివరాల కొరకు గుడిపల్లి ఎస్సై ను వివరణ అడగగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని గుడిపల్లి ఎస్ఐ నరసింహులు గౌడ్ తెలిపారు.



# బీసీలకు 42% రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి



## రాష్ట్ర ముఖ్యమంత్రికి లేక రాసిన. నక్క.శ్రీనివాస్

## బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలి

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**పాలక వీడు ( జనంసాక్షి)**
మండలంలోఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన 42% రిజర్వేషన్ హామీని తక్షణం అమలు చేయాలని, బీసీ సబ్ ప్లాన్ కింద ప్రత్యేక నిధులు కేటాయించాలని,అలాగే బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని నక్క శ్రీనివాస్ సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి లేఖ రాయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం వల్ల బీసీ వర్గాల్లో తీవ్ర నిరాశ నెల కొందన్నారు.అదేవిధంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలలో ఆలస్యం కారణంగా బీసీ విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి రాబోయే ఎంపీటీసీ ,జడ్పిటిసి ఎన్నికలకు ముందే బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి,బీసీ సబ్ ప్లాన్ అమలు చేసి ప్రత్యేక నిధులు కేటాయించాలి,బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి,అని ఆయన డిమాండ్ చేశారు.

# మలిదశ ఉద్యమకారుల అరెస్టులపై ఆగ్రహం

**హాలియా, మార్చి 30 జనంసాక్షి:**
నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పోలీస్ స్టేషన్లో సోమవారం ఉదయం నుంచి తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. ఈ చర్యలపై ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు వర్ర వెంకటరెడ్డి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అణచలేమని పేర్కొన్నారు. ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, నెలకు 25 వేల రూపాయల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతపై

# రామడుగు గ్రామంలో బడిబాట కార్యక్రమం

**హాలియా, మార్చి 30 జనంసాక్షి:**
రామడుగు గ్రామంలోని పాఠశాలలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనయ్య, గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి పాల్గొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు మధుసూదన్, ప్రసాద్, సంతోష్, శ్రీనివాస్, జీవితతో పాటు పంచాయతీ కార్యదర్శి యాదగిరి కూడా హాజరయ్యారు.గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు కలిసి గ్రామంలో ర్యాలీగా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజల సహకారంతో విజయవంతంగా ముగిసింది.



